# ‘మే 1న తెలంగాణ కోరికల రోజు’గా జరపాలన్నది ఎవరు?

**జూన్ 9 తరువాయి**




**40. సుప్రసిద్ధ న్యాయవేత్త, తెలంగాణ నాయకుడు గులాం పంజాతన్ ‘పరిస్థితి చేయి దాటక ముందే మేలుకోండి’ అనే శీర్షిక లోని ముఖ్యాంశాలను పరిశీలించండి.**
1. న్యాయ స్థానాల్లో తెలంగాణ న్యాయవాదుల నుంచి గుమస్తాల వరకు జరుగుతున్న అన్యాయాలపై వస్తున్న ఫిర్యాదులు
2. నిజాం సెక్యూరిటీలకు సంబంధించి రూ.15 కోట్లు అక్రమంగా ఖర్చు అయ్యాయి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : బి**

**వివరణ –** సుప్రసిద్ధ న్యాయవేత్త, తెలంగాణ నాయకుడు గులాం పంజాతన్ ‘పరిస్థితి చేయిదాటక ముందే మేలుకోండి’ అనే శీర్షికన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 1959, డిసెంబర్ 12న ఒక విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు, ఉద్యోగులకు జరుగుతున్న అనేక అన్యాయాలను తన నివేదికలో పేర్కొన్నారు. విజ్ఞాపన పత్రంలోని ముఖ్యాంశాలు
1. విద్యా సంస్థల్లో తెలంగాణ విద్యార్థులకు ప్రవేశం దొరకడం కష్టసాధ్యం అయ్యిందని వివరించారు.
2. నిజాం సెక్యూరిటీలకు సంబంధించి రూ.13 కోట్లు అక్రమంగా ఖర్చు అయ్యాయి.
3. పాలక వర్గాలు ప్రైవేట్ కాంట్రాక్టర్లకు వ్యాపార వాణిజ్య అనుమతులు, గనుల లీజు, అడవులు లీజు, భూదానం మొదలైనవి ఇవ్వడం
4. న్యాయ స్థానాల్లో తెలంగాణ న్యాయవాదుల నుంచి గుమస్తాల వరకు జరుగుతున్న అన్యాయాలపై వస్తున్న ఫిర్యాదులు
5. తెలంగాణ ప్రాంతంలో 1958 సంవత్సరం వేతన స్కేలులో సవరింపుల్లో ముందు రూ.64 తర్వాత రూ.75 వరకు ఉపాధ్యాయులు నష్టపోయారని నివేదించారు.

**41. దేశ చరిత్రలోనే తొలిసారి అరెస్ట్ అయిన మేయర్ ఎవరు?**
ఎ. కుముద్ నాయక్ బి. ప్రకాశ్ నాయక్
సి. రాజు నాయక్ డి. రంజీ నాయక్

**జవాబు – ఎ**

**వివరణ –** దేశ చరిత్రలోనే తొలిసారి మేయర్ అరెస్ట్ 1969 జూన్ 17న తెలంగాణ మహిళాదినం సందర్భంగా హైదరాబాద్ మేయర్ కుముద్ నాయక్ అబిడ్స్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం వద్ద ప్లకార్డులు పట్టుకొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిస్తూ సత్యాగ్రహంలో పాల్గొన్నది. నిషేధాజ్ఞలు ధిక్కరించారనే ఆరోపణలతో ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక మేయర్ అరెస్ట్ కావడం దేశ చరిత్రలోనే ప్రథమం. కుముద్ నాయక్ అరెస్ట్‌తో 2000 మంది కార్పొరేషన్ సిబ్బంది, కార్మికులు సమ్మెకు దిగారు.

**42. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. కొండా వెంకటరంగారెడ్డి తెలంగాణ బాబాయ్ అనే పేరు పొందారు
2. కొండా వెంకటరంగారెడ్డి 1937లో షాద్‌నగర్, 1943లో హైదరాబాద్‌లో జరిగిన 7వ ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** కొండా వెంకటరంగారెడ్డి 1890, డిసెంబర్ 12న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల తాలూకాలోని పెద్ద మంగళారం గ్రామంలో చెన్నారెడ్డి, బుచ్చమ్మ దంపతులకు జన్మించారు.
తెలంగాణ బాబాయ్ అనే పేరు పొందారు. 1918లో హైదరాబాద్ కొత్వాల్ రాజ్ బహదూర్ వెంకట్రాంరెడ్డితో కలిసి రెడ్డి హాస్టల్‌ను స్థాపించాడు. ఈ రెడ్డి హాస్టల్‌కు కార్యదర్శిగా పని చేశారు. ఆంధ్ర సరస్వతీ బాలికల పాఠశాలకు అధ్యక్షులుగా పనిచేశారు. హైదరాబాద్‌లోని బాలసరస్వతి, ఆంధ్ర భాషా నిలయానికి వీరు అధ్యక్షులుగా ఉన్నారు. నాంపల్లి వేమనాంధ్ర భాషా నిలయాన్ని తన సొంత వ్యయంతో 1923లో స్థాపించారు. 1936లో షాద్‌నగర్, 1943లో హైదరాబాద్‌లో జరిగిన ఏడో ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించారు.

**43. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. మర్రిచెన్నా రెడ్డి 1969, మే 1న తెలంగాణ కోరికల రోజును జరపాలని పిలుపునిచ్చారు
2. మర్రిచెన్నా రెడ్డి సత్యాగ్రహానికి పిలుపునివ్వడంతో 1969, జూన్ 25న అరెస్ట్ చేసి రాజమండ్రి జైలుకు తరలించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** 1. మర్రి చెన్నా రెడ్డి 1969, మే 1న తెలంగాణ కోరికల రోజును నిర్వహించాలని పిలుపునిచ్చారు.
2. మర్రిచెన్నా రెడ్డి సత్యాగ్రహానికి పిలుపునివ్వడంతో 1969, జూన్ 25న అరెస్ట్ చేసి రాజమండ్రి జైలుకు తరలించారు.

**44. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తొలిసారి క్విట్ తెలంగాణ నినాదాన్ని ఇచ్చింది – విద్యార్థి నేత శ్రీధర్ రెడ్డి
2. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయాలని కోరిన తొలి రాజకీయపార్టీ – స్వతంత్ర పార్టీ

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** క్విట్ తెలంగాణ నినాదాన్ని తొలిసారి విద్యార్థి నాయకుడు శ్రీధర్ రెడ్డి అందించారు. ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన మొదటి రాజకీయ పార్టీ ఇండిపెండెన్స్ పార్టీ

**45. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, జూన్ 4న ఇందిరాగాంధీ అర్ధరాత్రి హైదరాబాద్‌కు వచ్చి పర్యటించారు
2. 1969, జూన్ 27న బ్రహ్మానందరెడ్డి సీఎం పదవికి రాజీనామా చేశారు. కానీ అధిష్ఠానం రాజీనామాను తిరస్కరించింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ :** 1969 జూన్ 4న ఇందిరాగాంధీ అర్ధరాత్రి హైదరాబాద్‌ను సందర్శించారు. 1969, జూన్ 27న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు, కానీ పరిపాలన రాజీనామాను తిరస్కరించింది.

**46. కింది వాక్యాలను పరిశీలించండి.**
1.1969, మార్చి 25న మదన్ మోహన్ అధ్యక్షునిగా తెలంగాణ ప్రజా సమితిగా ఏర్పడింది
2. 1970, మార్చి 30న కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేశారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : ఎ**

**వివరణ –** తెలంగాణ ప్రజా సమితి 1969 మార్చి 25న మదన్ మోహన్ అధ్యక్షుడిగా ఏర్పడింది. 1969 మార్చి 30న కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేశారు.

**47. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని రూపొందించింది – ఏలె లక్ష్మణ్
2. తెలంగాణ సాహిత్య అకాడమీ లోగో రూపొందించింది – ఎం వీ రమణారెడ్డి
3. ప్రపంచ తెలుగు మహాసభల లోగోను రూపొందించింది – రవి శంకర్
4. తెలంగాణ తల్లి విగ్రహ రూపకర్త – బి. వెంకట రమణాచారి
5. తెలంగాణ తల్లికి తొలిరూపాన్ని ఇచ్చింది బీ ఎస్ రాములు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 5 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : డి**

**వివరణ –** తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఏలె లక్ష్మణ్ రూపొందించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ లోగోను ఎంవీ రమణారెడ్డి రూపొందించారు. ప్రపంచ తెలుగు మహాసభల లోగోను రవిశంకర్ రూపొందించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని బి. వెంకటరమణాచారి రూపొందించారు. తెలంగాణ తల్లి రూపాన్ని తొలిసారి పరిచయం చేసింది బి.ఎస్.రాములు.

**48. (ఆరు సూత్రాల ప్రకారం) కింది వాక్యాలను పరిశీలించండి.**
1. స్థానిక అర్హత 15 సం.లు నుంచి 5 సం.లకు తగ్గించారు
2. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం జిల్లా, జోన్, పోస్టుల రిజర్వు శాతం వరుసగా 80 శాతం, 70 శాతం

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : బి**

**వివరణ –** ఆరు సూత్రాల పథకం
1. రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం అదేవిధంగా రాష్ట్ర రాజధాని ప్రగతి కోసం నిధులను కేటాయించాలి. దీనికోసం ప్రణాళికలను తయారుచేయాలి. ఇందుకోసం వెనుకబడిన ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యులతో పాటు ఇతర నిపుణులకు భాగస్వామ్యం కల్పిస్తూ రాష్ట్రస్థాయి ప్రణాళికా బోర్డును, వెనుకబడ్డ ప్రాంతాలకు సంబంధించిన ఉపసంఘాలను నియమించాలి.
2. విద్యాసంస్థల్లో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యతనిచ్చే విషయంలో రాష్ట్రమంతా ఒకే విధానాన్ని పాటించాలి. రాజధాని ప్రాంతంలో ఉన్నత విద్యావంతులను పెంచడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలి.
3. ఒక నిర్ణీత స్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రమోషన్ల విషయంలో కూడా ఒక నిర్ణీత స్థాయివరకు ఈ నిబంధనలు పాటించాలి.
4. ఉద్యోగ నియామకాలు, సీనియారిటీ, ప్రమోషన్ వంటి విషయాల్లో వచ్చే ఫిర్యాదులను పరిశీలించడానికి ఉన్నతాధికారులు గల ఒక అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌ను నియమించాలి. ఈ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను రాష్ట్ర ప్రభుత్వం విధిగా అమలు చేయాలి.
5. పై సూత్రాలను పాటించడంలో ఎదురయ్యే న్యాయపరమైన చిక్కులను, అనిశ్చిత పరిస్థితులను నివారించడానికి భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని రాష్ట్రపతికి ఇవ్వాలి.
6. పైన సూచించిన వాటిని పాటిస్తే ముల్కీ నిబంధనలు, తెలంగాణ ప్రాంతీయ కమిటీ కొనసాగింపు అవసరమవుతాయి.

**49. కింది వాటిలో ఏది సరైనది?**
**నిశ్చితం (ఎ) –** పార్లమెంటరీ తీసుకున్న ఈ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం 1971 సెప్టెంబర్‌లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఐదు సూత్రాల పథకం ప్రకటనతో శాంతింపచేశారు
**కారణం (ఆర్)** 1971, మార్చిలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో తెలంగాణ ప్రజాసమితి అత్యధిక సీట్లు గెలుచుకుంది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం.. (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

**జవాబు : ఎ**

**వివరణ –** తెలంగాణ యువతలో ఇంత అసంతృప్తి చెలరేగడానికి గల కారణం రాష్ట్ర జనాభాలో, విస్తీర్ణంలో తాము 40 శాతం పైగా ఉన్నప్పటికీ నిధుల కేటాయింపులో గానీ, నియామకాల్లో గానీ ఎలాంటి న్యాయం జరగకపోవడం. విద్యారంగంలో కూడా తెలంగాణ ప్రాంతం తీవ్ర వివక్షకు గురికావడం. ప్రాంతీయ అసమానతలు పెరగడానికి ఇదే ప్రధాన కారణం. డా. మర్రి చెన్నారెడ్డి, మల్లికార్జున్, కొండా లక్ష్మణ్ బాపూజీ, మదన్‌మోహన్, ఆమోస్ వంటి నాయకుల ఆధ్వర్యంలో ప్రతిరోజు గ్రామాల నుంచి, పట్టణాల నుంచి ఉద్యమకారులు జిల్లా కేంద్రానికి వచ్చి ధర్నాల్లో పాల్గొని అరెస్ట్ అయ్యేవారు. అయినప్పటికీ యువతరం అత్యంత ధైర్యసాహసాలతో ఉద్యమంలో పాల్గొని అనేక త్యాగాలు చేశారు.

**50. కింది వాటిలో ఏది సరైనది?**
**నిశ్చితం (ఎ) –** 32వ రాజ్యాంగ సవరణ వల్ల 371 ఆర్టికల్‌లో క్లాజ్–1 తొలగించడం జరిగింది
**కారణం (ఆర్) –** 32వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆరు సూత్రాల పథకానికి రాజ్యాంగ సవరణలు కల్పించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

**జవాబు : బి**

**వివరణ–** ఆరు సూత్రాల పథకాన్ని రాజ్యాంగబద్ధంగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు 1973, డిసెంబర్ 23న ఆమోదించడంతో ఆరు సూత్రాల పథకం 32వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగబద్ధ చట్టంగా మారింది. రాజ్యాంగంలోని 371 ఆర్టికల్‌కు ఆరు సూత్రాల పథకంలోని అంశాలను చట్టం చేయడం ద్వారా 371 (డి), 371 (ఇ) నిబంధనలు ఏర్పడ్డాయి. 32వ సవరణకు 1974, మే 3న రాష్ట్రపతి ఆమోదం లభించింది. రాజ్యాంగ సవరణ 1974, జూలై 1 నుంచి చట్టంగా మారింది. ఈ సవరణ ద్వారా ఆరు సూత్రాల పథకానికి రాజ్యాంగ సవరణలు కల్పించారు. ఈ సవరణ వల్ల 371 ఆర్టికల్‌లో క్లాజ్–1ను తొలగించారు. ఈ క్లాజ్–1లో తెలంగాణ రీజినల్ కమిటీ విషయం ఉంది. అదేవిధంగా షెడ్యూల్‌లో మొదటి జాబితాలోని 63వ అంశాన్ని సవరించారు.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



## విద్య, ఉద్యోగ సమాచారం

### హెచ్‌పీసీఎల్‌లో..

**హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 276
- **పోస్టులు:** జనరల్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ మేనేజర్, మెకానికల్ ఇంజినీర్, ఎలక్ట్రికల్ ఇంజినీర్, సివిల్ ఇంజినీర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 30/జూలై 20
- **వెబ్‌సైట్:** https://hindustanpetroleum.com

### టీఎంసీలో..

**నవీ ముంబైలోని టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 27
- **పోస్టులు:** మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్, ఇంజినీర్, ఏఏవో, సైంటిఫిక్ అసిస్టెంట్ తదితరాలు
- **విభాగాలు:** అనస్థీషియాలజీ, న్యూక్లియర్ మెడిసిన్, రేడియో డయాగ్నసిస్, స్టోర్స్, సివిల్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 18
- **వెబ్‌సైట్:** https://actrec.gov.in

### ఐఎఫ్‌సీఐలో...

**ప్రభుత్వ సంస్థ ఐఎఫ్‌సీఐ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** డైరెక్టర్, సీనియర్ అసోసియేట్
- **విభాగాలు:** టెక్నికల్, పీఎల్ఐ వైట్ గూడ్స్, అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 3
- **వెబ్‌సైట్:** www.ifciltd.com


### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: పాలిటీ, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# అభ్యసనం ఆగిపోయిందనే భ్రమ కలిగించే దశ?

**జూన్ 13 తరువాయి**




### అభ్యసన బదలాయింపు

**4. కిషోర్ అనే ఉపాధ్యాయుడు సంధ్య అనే అమ్మాయికి 17 లక్షల 13వేల, 1109 ఆంగ్లమాసంలో రాయమంటే సంధ్య తడబాటుకు గురైయింది. ఇక్కడ జరిగిన బదలాయింపు రకం? (4)**
1) శూన్య బదలాయింపు
2) ద్విపార్శ్వ బదలాయింపు
3) అనుకూల బదలాయింపు
4) ప్రతికూల బదలాయింపు

**5. కింది వాటిలో అనుకూల బదలాయింపు సూచించని అంశం? (3)**
1) తక్కువ సమయంలో అభ్యసనం జరుగుతుంది
2) పునర్‌అభ్యసనాన్ని పోలి ఉంటుంది
3) పురోగమన అవరోధం కలుగుతుంది
4) నూతన అభ్యసనం సులభతరం అవుతుంది

**6. అభ్యసన బదలాయింపునకు సంబంధించి కింది వాటిని జతపరచండి. (2)**
ఎ. సమరూప మూలకాల సిద్ధాంతం — 1. చార్లెస్ జడ్
బి. సామాన్యీకరణ సిద్ధాంతం — 2. డబ్ల్యూ సీ బాగ్లే
సి. సమగ్రాకృతి సిద్ధాంతం — 3. థారన్ డైక్
డి. ఆదర్శాల సిద్ధాంతం — 4. వర్థిమర్, కోఫ్కా, కోహెలర్
1) ఎ–4, బి–3, సి–3, డి–1
2) ఎ–3, బి–1, సి–4, డి–2
3) ఎ–3, బి–4, సి–2, డి–1
4) ఎ–2, బి–3, సి–4, డి–1

**7. మహేష్ అనే విద్యార్థి ఉదయం సంస్కృతాన్ని నేర్చుకుంటాడు. సాయంత్రం కంప్యూటర్ నేర్చుకుంటాడు. అయితే మహేష్ నేర్చుకొనే రెండు అంశాల మధ్య బదలాయింపు రకం? (2)**
1) అనుకూల బదలాయింపు
2) శూన్య బదలాయింపు
3) ప్రతికూల బదలాయింపు
4) ద్విపార్శ్వ బదలాయింపు

**8. కింది వాటిలో ద్విపార్శ్వ బదలాయింపునకు సంబంధం లేని ప్రవచనాన్ని గుర్తించండి. (3)**
1) కుడి చేతితో బ్యాటింగ్ చేసే వ్యక్తి, ఎడమచేతితో కూడా బ్యాటింగ్ చేయగలగడం
2) అర్జునుడు (సవ్యసాచి) రెండు చేతులతో బాణాలు వేయగలగడం
3) పాటలు బాగా పాడే వ్యక్తి, నృత్యం బాగా చేయగలగడం
4) కుడిచేతితో బొమ్మలు వేసే వ్యక్తి, ఎడమ చేతితో కూడా బొమ్మలు వేయగలగడం

**9. భవాని అనే విద్యార్థి BOOK అనే పదానికి బహువచనం BOOKS అని నేర్చుకున్నాడు. తర్వాత FOOT అనే పదానికి FEET అని కాకుండా FOOTS అనడం, CHILD అనే పదానికి బహువచనం CHILDREN అని కాకుండా CHILDS అని రాస్తే భవానిలో జరిగిన బదలాయింపు రకం? (1)**
1) ప్రతికూల బదలాయింపు
2) ధనాత్మక బదలాయింపు
3) శూన్య బదలాయింపు
4) ఏకపార్శ్వ బదలాయింపు

### అభ్యసన వక్రరేఖలు

**1. 10వ తరగతి ఉపాధ్యాయుడు ‘గణేశ్’ 3 నెలల నుంచి తన విద్యార్థులలో ‘కీర్తి’ ని పరిశీలిస్తున్నాడు. చివరకు ‘కీర్తి’ అభ్యసనంలో పీఠభూమి దశలో ఉన్నట్లు గుర్తించాడు. దీని అర్థం ? (4)**
1) అభ్యసనంలో హెచ్చుతగ్గులు ఉండడం
2) అభ్యసనం నిదానంగా జరగడం
3) అభ్యసనం వేగంగా జరగడం
4) అభ్యసనంలో పెరుగుదల లేకపోవడం

**2. ‘లాక్షణిక అభ్యసన వక్రరేఖలోని’ ఏ దశ రెండోసారి అభ్యసనా సామర్థ్యాన్ని తెలుపుతుంది? (3)**
1) పీఠభూమి దశ
2) ప్రారంభ స్ఫూర్తి
3) ద్వితీయ స్ఫూర్తి
4) శారీరకధర్మ హద్దు

**3. అభ్యసన వక్రరేఖలో ‘పీఠభూమి దశ’, శారీరక ధర్మ హద్దు వరుసగా వేటిని సూచిస్తాయి? (4)**
1) అభ్యసనం పూర్తి అవడం – అభ్యసనంలో వేగం పెరగడం
2) అభ్యసనంలో తాత్కాలిక నిలకడ – అభ్యసనంలో వేగం పెరగడం
3) అభ్యసనం ప్రారంభం అవడం – అభ్యసనంలో వేగం పెరగడం
4) అభ్యసనంలో తాత్కాలిక నిలకడ – గరిష్ఠ అభ్యసన స్థాయి

**4. ‘లాక్షణిక అభ్యసన వక్రరేఖ’కు సంబంధించి కింది వాటిని జతపరచండి. (2)**
ఎ. ప్రారంభస్ఫూర్తి — 1. ప్రగతి తక్కువ ప్రాంతం
బి. ద్వితీయ స్ఫూర్తి — 2. ప్రగతి లేని ప్రాంతం
సి. చాంచల్య దశ — 3. రెండోసారి ప్రగతి ప్రాంతం
డి. పీఠభూమి దశ — 4. ఎంతప్రయత్నించినా ప్రగతి పెరగని ప్రాంతం
ఇ. శారీరక ధర్మహద్దు — 5. ఎక్కువ ప్రగతి ప్రాంతం
1) ఎ–5, బి–4, సి–2, డి–3, ఇ–1
2) ఎ–5, బి–3, సి–1, డి–2, ఇ–4
3) ఎ–2, బి–3, సి–4, డి–5, ఇ–1
4) ఎ–3, బి–4, సి–5, డి–1, ఇ–2

**5. కింది వాటిలో ‘పీఠభూమి దశ’ లక్షణం కానిది గుర్తించండి. (1)**
1) అభ్యసనం గరిష్ఠ స్థాయికి చేరే దశ
2) అభ్యసనం ఆగిపోయిందనే భ్రమ కలిగే దశ
3) తాత్కాలిక దశ
4) అభ్యసనంలో ప్రమాదకరమైన దశ

**6. లాక్షణిక అభ్యసన వక్రరేఖలో ‘ప్రారంభస్ఫూర్తి’కి సంబంధించని ప్రవచనం ఏది? (4)**
1) ప్రేరణ, అభిరుచులు ఎక్కువగా ఉండే దశ
2) అభ్యసనంలో ప్రారంభదశ
3) అభ్యసన వేగం అత్యధికంగా ఉండే దశ
4) ప్రేరణ, అభిరుచులు తక్కువగా ఉండే దశ

**7. కింది వాటిలో ‘శారీరక ధర్మ హద్దు’ లక్షణం కానిది ఏది? (3)**
1) అభ్యసనం శాశ్వతంగా ఆగిపోయే దశ
2) x–అక్షానికి సమాంతరంగా ఉండే దశ
3) అభ్యసన వేగం తిరిగి పుంజుకొనే దశ
4) వైయక్తిక భేదాలను అధ్యయనం చేయడానికి అనువైన దశ


**8. ‘లాక్షణిక అభ్యసన వక్రరేఖ’లోని దశల వరుసక్రమాన్ని గుర్తించండి. (2)**
ఎ. శారీరక ధర్మహద్దు
బి. పీఠభూమి దశ
సి. ప్రారంభస్ఫూర్తి
డి. చాంచల్య దశ
ఇ. ద్వితీయస్ఫూర్తి
1) డి, సి, ఎ, ఇ, బి
2) సి, డి, బి, ఇ, ఎ
3) సి, బి, డి, ఎ, ఇ
4) బి, సి, ఎ, ఇ, డి

**9. ఒక వ్యక్తిలో మొదట అభ్యసనం చాలా వేగంగా ఉండి సమయం గడిచేకొద్ది దాని వేగం తగ్గుతూ ఉండేదాన్ని చూపే వక్రరేఖ ఏది? (4)**
1) పుటాకార వక్రరేఖ
2) మిశ్రమ వక్రరేఖ
3) సాధారణ అభ్యసన వక్రరేఖ
4) కుంభాకార వక్రరేఖ

శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్
స్టడీ సర్కిల్



## మీకు తెలుసా



### గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్

- గ్రీన్‌హౌస్ వాయువులు– $CO_2$, నైట్రోజన్ ఆక్సైడ్‌లు, సీఎఫ్‌సీలు, హైడ్రోకార్బన్‌లు, మీథేన్ మొదలైనవి.
- గ్రీన్‌హౌస్ వాయువులు భూమి మీద కొంత ఎత్తులో ఒక పొరలాగా ఏర్పడతాయి.
- సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన షార్ట్‌వేవ్ రేడియేషన్ కూడా భూమిని తాకుతుంది.
- భూమి అందులో కొంత వేడిని గ్రహించి మిగతా వేడిని పరారుణ వికిరణ రూపంలో అంతరిక్షంలోకి తిరిగి పంపిస్తుంది.
- భూగోళంపై పొరలాగా ఏర్పడిన క్లోరోఫ్లోరోకార్బన్లు, మీథేన్, కార్బన్ డై ఆక్సైడ్‌లు, హైడ్రోకార్బన్లు ఈ వేడిని ఆపి మళ్లీ భూమి మీదకి పంపిస్తాయి. దీంతో భూమి వేడెక్కుతుంది ఇదే గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్.
- రిఫ్రిజిరేటర్లు, ఏసీలు విడుదల చేసే వాయువులు వాతావరణంలోని ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయి.
- డస్ట్ అలర్జీ– గాలిలో దుమ్ము పీల్చినప్పుడు తుమ్ములు రావడం, జలుబు చేయడం జరుగుతుంది. దీన్నే ‘డస్ట్ అలర్జీ’ అంటారు.
- గాలిలో తేలే తుషార బిందువుల సమూహాన్ని మేఘం అంటారు.
- పీడనాల్లో అధిక వ్యత్యాసాల వల్ల గాలులు బలపడి తుఫానుకు దారి తీస్తాయి.
- గాలి వేగం, గాలి వీచే దిశ, ఉష్ణోగ్రత, ఆర్ద్రత మొదలైన కారకాలు తుఫానులను ప్రభావితం చేస్తాయి.
- తుఫాను, వాతావరణ మార్పులకు సంబంధించి సమాచారాన్ని నిరంతరం అధ్యయనం చేస్తూ మనకు సమాచారాన్ని అందించేది ఐఎండీ (ఇండియన్ మెటీరియోలాజికల్ డిపార్ట్‌మెంట్)
- వేడెక్కిన గాలి పైకిపోవడం వల్ల పీడనం తగ్గిన ప్రాంతం ‘అల్పపీడనం’
- సాపేక్షంగా అల్పపీడనం కంటే ఎక్కువ పీడనం కలిగిన ప్రాంతం ‘అధిక పీడనం’
- గాలి ప్రవాహ దిశను, వేగాన్ని కొలిచే పరికరం ‘అనిమోమీటర్’.